డ్రైనేజీ సమస్యను పరిశీలించిన ప్రత్యేకాధికారి

బడంగ్‌పేట్ మార్చి 14 : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 8వ డివిజన్ పరిధిలో నోబుల్ కళాశాల నుంచి గీత డెయిరీ వరకు 350 మీటర్ల డ్రైనేజీ పైపులైన్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యేకాధికారి పీ. శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వివిధ కాలనీల్లో నెల కొన్న సమస్యలపై ఆరా తీశారు. జరి లంగా ఉన్న సమస్యలను వెంటనే పరి ష్కరించాలని సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. సమ స్యలు పునరావృతం కాకుండా ఎప్పటి కప్పుడు పరిశీలించాలన్నారు. ప్రత్యేక అధికారి వెంట టౌన్ ప్లానింగ్ అధికారి లాలప్ప, డీఈ వెంకన్న, ఏఈ వినీల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, మార్చి 14 : విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌న గర్ డీఈ కేకే రామకృష్ణ ఒక ప్రకట నలో తెలిపారు. గ్రీన్స్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు గ్రీనీస్ కాలనీ, కృష్ణానగర్, ద్వారకా నగర్ పరి సర ప్రాంతాలు, హుడా సాయినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు జడ్జెస్‌కాలనీ, విజయ శ్రీకాలనీ, వివేకానందనగర్, సహారా ఎస్టేట్ పరిసర ప్రాంతాలు, అష్టలక్ష్మి ఫీడర్ పరిధిలో అష్టలక్ష్మి దేవాలయం, వాసవికాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

రైల్లో చోరీ

కాచిగూడ, మార్చి 14: బిక్కనూర్ స్పెషల్ రైల్లో చోరీ జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివ రాల ప్రకారం.. ఏపీ, అమరావతికి చెందిన దినేశ్‌రావు(35) బిక్కనూర్ స్పెషల్ రైలులో కాచిగూడకు వస్తుం డగా గుర్తుతెలియని వ్యక్తులు దినేశ్ రావు బ్యాగులోంచి 8 గ్రాముల బం గారు ఆభరణాలు, ఫోన్లను దొంగిలిం చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

నిరంకుశ ప్రభుత్వానికి పతనం తప్పదు..

- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై బీఆర్ఎస్ నిరసన
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- సీఎం అసమర్థ పాలన సాగిస్తున్నాడంటూ గులాబీ నేతల మండిపాటు

సైదాబాద్ మార్చి 14 : చట్టసభలు ఉన్నది చట్టాలు చేయడానికే కానీ.. నిరంకుశ పాలన కొనసాగించడానికి కాదని బీఆర్ఎస్ నగర సీనియర్ నాయకుడు, పార్టీ అక్బర్‌బాగ్ డివి జన్ ఇన్‌చార్జి ఎం. శ్రీధర్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడాన్ని నిర సిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం పార్టీ నాయకులు అక్బర్‌బాగ్ డీమార్ట్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లా డుతూ.. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతున్న జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం అనైతిక చర్యని అన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందన్నారు. ఆంధ్రా వారు తెలంగాణ నీళ్లు దోచుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ నిస్సహాయ స్థితిలో ఉంద న్నారు. తెలంగాణలో ప్రజా పాలన సాగు తుందా? లేక నిరంకుశ పాలన కొనసాగుతుం దా? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో పర్సంటేజీల పాలన కొనసాగుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ అక్బర్‌బాగ్ డివిజన్ అధ్యక్షుడు జగన్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు మోహన్‌రావు, సరిత్, అజయ్, నితీశ్, వెంకట్, నర్సింగ్, రాము, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్ : అక్బర్‌బాగ్ డీమార్ట్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి తదితరులు

బీఆర్ఎస్ నాయకులపై కేసులు

మలక్‌పేట : బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు పగిళ్ల నర్సింగ్ ఆధ్వర్యంలో స్థానిక నల్గొండ చౌరస్తాలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పార్టీ నాయకులపై చాదర్‌ఘాట్ పోలీసులు కేసులు నమోదు చేశారు. శుక్ర వారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఆర్ఎస్ నాయకులను స్టేషన్‌లో ఉంచి ఆపై 21 మందిపై కేసులు నమోదు చేశారు. నిరస న తెలిపి వెళ్లిపోయిన బీఆర్ఎస్ నాయకులకు చాదర్‌ఘాట్ పోలీసులు, సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీ ఫోన్లు చేసి స్టేషన్‌కు రావాలని, లేకుంటే తామే వచ్చి లిఫ్ట్ చేస్తామని బెదిరించినట్లు పేర్కొంటున్నారు. తాము చేసిన తప్పేంటని, తాము ఎందుకు స్టేషన్‌కు రావాలని, తమపై ఎందుకు కేసులు నమోదు చేస్తున్నారని అడు గగా, తమకు ఉన్నతాధికారుల నుంచి ఆదే శాలు ఉన్నాయని వారు పేర్కొనడం గమ నార్హం. రోడ్డు పక్కన శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన తమపై కేసులు నమోదు చేయ డం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బీఆర్ఎస్ నాయకులు పగిళ్ల నర్సింగ్, బాబు సుదర్శన్, శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆటవిక పాలనను కొనసాగిస్తు న్నారని అన్నారు. పోలీస్ అధికారులపై ఒత్తిడి చేస్తూ కేసులు నమోదు చేయించడం అసమర్థ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్ని కేసులుపెట్టినా భయపడేది లేదన్నారు. కేసులు నమోదు చేసిన వారిలో పగిళ్ల నర్సింగ్,సుద ర్శన్, శ్రీధర్‌రెడ్డితోపాటు ఎం జగన్, మహేశ్, చుక్క కృష్ణ, జగన్, వెంకటేశ్, శ్రీకాంత్, వేణు, సాయి తదితరులు ఉన్నారు.



చాదర్‌ఘాట్ పోలీసులు కేసులు నమోదు చేసిన బీఆర్ఎస్ నాయకులు వీరే..

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే సస్పెండ్ చేస్తారా!

ఆర్కేపురం : ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే సస్పెండ్ చేస్తారా?, ఒక్క గొంతు నొక్కినంత మాత్రాన బీఆర్ఎస్ పోరాటం ఆగ దని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్కేపురం డివిజన్ బీఆర్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని బడ్జెట్ సమావేశాల్లో సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక ఎన్టీ ఆర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజా సమస్యలు లేవనెత్తితే సస్పెండ్ చేస్తారా? అని ప్రశ్నిం చారు. ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తూ నిరాధారణ ఆరోపణలతో సస్పెండ్ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నియంత్రిత్వ పోక డలు మానుకోవాలని, మాజీ మంత్రిపై సస్పె న్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో నియోజవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాలకొండ శ్రీని వాస్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంక టేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు కే. శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, పీ. శ్రీనివాస్, మహేం దర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మల్లేశ్ ముదిరాజ్, సంతోష్ రజక, శివనాయక్, కృష్ణానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురం: ఎన్టీఆర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు అరవింద్‌శర్మ, నగేశ్ తదితరులు

హోలీ సంబురాల్లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ : కుటుంబసభ్యులతో కలిసి హోలీ సంబురాలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ : రంగులు పూసుకుని హోలీ ఆడుతున్న చిన్నారులు

సోషలిజంతోనే మానవాళికి ప్రయోజనం

హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో కారల్ మార్క్స్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు, నాయకులు

హిమాయత్ నగర్, మార్చి 14: సోషలి జంతోనే మానవాళికి ప్రయోజనం చేకూరు తుందనే విషయాన్ని కమ్యూనిజం పితామ హుడు కారల్ మా ర్క్స్ రుజువు చేశారని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో కారల్ మా ర్క్స్ చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామిక వర్గ ప్రజలను ఐక్యం చేసేందుకు కారల్ మార్క్స్ రచనలు, తత్వా లు ఉపయోగ పడ తాయన్నారు.

కార్యక్రమంలో సీపీఐ నేతలు కమలా కర్,మర్రి శ్రీమాన్, గోవింద్, శ్రీరాములు, అంజయ్య, నరసింహ, రాజేందర్, సురేం దర్, శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులేవీ?

- పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- గత బీఆర్ఎస్ పాలనలో అన్ని సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వం
- పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అవస్థలు పడుతున్న కూలీలు

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు(ఫైల్)

కందుకూరు, మార్చి 14: పల్లెల్లో వలస లను నివారించి స్థానికంగా పనులు కల్పిం చేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పిం చాల్సి ఉన్నది. ఇందుకు నిధులను కూడా కేటాయిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కూలీలు సేదతీరేందుకు టెంట్లు,తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లుఅందుబాటులో ఉంచాలి. అయితే వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కనీసం ఎండలో సేద తీరేందుకు టెంట్ నీడలేదు.. తాగునీరు కూడా ఇంటి వద్ద నుంచే తెచ్చుకుంటున్నట్లు పేర్కొంటున్నారు. దాంతో ఎండాకాలం కూలీలు వడ దెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నది. వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు పెరగ డంతో వడదెబ్బ భయం వెంటాడుతున్నది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూలీల సేద తీర్చడానికి టెంట్లను ఏర్పాటు చేసింది. ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కిట్ల.పంపిణీని సైతం నిలిపి వేసింది. కిట్లలో దూది, అయో డిన్, బ్యాండేజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేవి. ప్రస్తుతం వాటన్నిటిని నిలిపివేయడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉన్నది..

కనీస జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది. కూలీలు ఉద యం 11 గంటల వరకే పనులు ముగించాలి. ఎండ తగలకుండా తలకు టవల్ చుట్టుకో వాలి. నిమ్మరసం, మజ్జిగ ఎక్కువగా తీసు కోవాలి. తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలి.

– డాక్టర్ పద్మావతి, ప్రభుత్వ ఆసుపత్రి, కందుకూరు

మెడికల్ కిట్లు అందజేస్తాం..

తాగునీరు సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అప్పగించింది. పని ప్రదే శంలో నీడ కోసం అందజేసే టెంట్లను ప్రభుత్వం నిలిపి వేసింది. పని ప్రదేశంలో మెడికల్ కిట్లను అందుబాటులో ఉండే విధంగా చూస్తాం. ప్రథమ చికిత్సకు అవసర మయ్యే సామగ్రిని అందిస్తాం. ఎండల నుంచి రక్షణ కల్పించడానికి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తాం.

– రవీందర్ రెడ్డి, ఏపీఎం, కందుకూరు

బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి

కాచిగూడ, మార్చి 14: 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం బర్కత్‌పురా కార్యాలయంలో గుజ్జ సత్యం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఈనెల 19వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో అఖిల పక్ష ఎంపీల మద్దతు సమీకరించడానికి ఈనెల 19న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సమగ్ర కులగాలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా,ఉద్యోగాల్లో బీసీ లకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో ఓబీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వెంకటేశ్, నరేందర్, శ్రీకాంత్‌గౌడ్, పండరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

గణపతి దేవాలయంలో చండీ హోమం

చండీ హోమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

మలక్‌పేట, మార్చి 14: పాల్గుణ పౌర్ణమిని పురస్కరిం చుకొని సలీంనగర్ గణపతి దేవాల యంలో శుక్రవారం చండీ హోమం నిర్వ హించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు టీ. రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీపురం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హోమంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా రమేశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి మాట్లాడు తూ.. ప్రతినెల పౌర్ణమి రోజున ఆలయంలో లోక కళ్యాణార్థం చండీ హోమం నిర్వహిస్తు న్నామన్నారు. భక్తులకు ప్రతిరోజూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం చేస్తు న్నామని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు దుబాయ్ శ్రీను, శ్రీనివాసరావు, రామకృష్ణ, శ్రీపురం లక్ష్మి, శ్రీదేవి, వసంత, రాజేశ్వరి, లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆశిష్‌కుమార్‌యాదవ్

అబిడ్స్ మార్చి 14: మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై అను చిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గోషామహాల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశిష్‌కుమార్ యాదవ్ షాహినాయత్ గంజ్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పార్టీ నాయకుల ఎం. శ్రీనివాసులు, కొల్లా ప్రదీప్, రాంప్రసాద్, విజయ్ ముదిరాజ్, దశరథ్, విజయ్, హరి కృష్ణ, రామన్, అనిల్ కుమార్, విష్ణు వర్ధన్, చేతన్ తివారి, అజర్, ఫిరోజ్ ఖాన్, ఇమ్రాన్‌ఖాన్, చందర్ శర్మ తదితరులతో కలిసి ఆయన ఇన్‌స్పెక్టర్ రవీందర్‌కు ఫిర్యాదు చేశారు.

అంతటా.. హోలీ సంబురాలు

ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లో శుక్రవారం హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రోడ్లపైకి వచ్చి రంగుల్లో మునిగితేలారు. స్నేహి తులు, బంధువులను కలుసుకొని ఒకరికి ఒకరు రంగులు పూసుకుని హోలీ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. యువత బైక్‌లపై తిరుగుతూ కేరింతలు కొట్టడం కనిపించింది. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, మహిళలు, నాయకులు, చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

మన్సూరాబాద్: సీఎస్ఆర్ కాలనీలో హోలీ వేడుకల్లో పాల్గొన్న కాలనీవాసులు

కందుకూరు : కొత్తగూడలో హోలీ జరుపుకుంటున్న గ్రామస్తులు

మన్సూరాబాద్ : హోలీ సంబురాల్లో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తదితరులు

మన్సూరాబాద్ : మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డికి హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

బడంగ్‌పేట్ : మహేశ్వరంలో హోలీ సంబరాల్లో పాల్గొన్న ప్రజలు

బడంగ్‌పేట్ : తుక్కుగూడలో..

బడంగ్‌పేట్: మీర్‌పేట్‌లో హోలీ జరుపుకుంటున్న నాయకులు

వనస్థలిపురం డీర్ పార్క్‌లో వాకర్స్ హోలీ సంబురాలు

చంపాపేట : కర్మన్‌ఘాట్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు



సైదాబాద్ : రెడ్డిబస్తీలో హోలీ సంబురాల్లో పాల్గొన్న కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట : ఎస్‌బీఐ కాలనీ పార్కులో నృత్యాలు చేస్తున్న యువత

హయత్‌నగర్ డివిజన్ సూర్యనగర్ వెస్ట్ కాలనీలో..

వనస్థలిపురం : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ క్రిస్టల్ విల్లాస్‌లో..

ఆర్కేపురం : కాలనీవాసులతో కలిసి హోలీ ఆడుతున్న సామాజిక వేత్త చిలుక మధురాఉపేందర్‌రెడ్డి

కందుకూరులో హోలీ సంబురాల్లో నవతరం యూత్ సభ్యులు

బడంగ్‌పేట్ : మహేశ్వరంలో..